మహిళను హత్య చేసిన వ్యక్తి అరెస్ట్

కొండాపూర్, జూన్ 15 : నల్లగండ్ల లక్ష్మీ విహార్ ఫేజ్ -1లో మహిళ గొంతు కోసి హత్యకు పాల్పడిన నిందితుడిని చందానగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ పాలవెల్లి శనివారం వివరాలు వెల్లడించారు. లింగంపల్లి కానుకుంటలో నివాసం ఉండే యాపచెట్టు కాడి భరత్‌గౌడ్, అలియాస్ శ్రీనుకు నల్లగండ్లలో నివాసం ఉండే విజయలక్ష్మి (35)తో పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి కారణమైంది. కాగా విజయలక్ష్మి తన సోదరుడి కోసం భరత్‌గౌడ్ వద్ద డబ్బులు తీసుకుంది. కొద్దిరోజుల తర్వాత భరత్‌ను దూరం పెట్టి వేరే వాళ్లతో సన్నిహితంగా మెలగడం మొదలుపెట్టింది. భరత్ పలుమార్లు హెచ్చరించిన పద్ధతి మార్చుకోలేదు. భరత్ భార్య సైతం వివాహేతర సంబంధంపై కేసు పెట్టింది. దీంతో కక్ష పెంచుకున్న భరత్‌గౌడ్ ఎలాగైన విజయలక్ష్మిని చంపేయాలని నిశ్చయించుకున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం నల్లగండ్లలోని ఆమె నివాసానికి విజయలక్ష్మి చిన్నకొడుకు ముందే ఆమెను కిరాతకంగా గొంతుకోసి హతమార్చాడు. అనంతరం చందానగర్ పోలీసు స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. కేసు నమోదు చేసుకుని భరత్‌గౌడ్‌ను రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ పాలవెల్లి తెలిపారు.

తమ్ముడిని హత్య చేశాడని
వెంటాడి చంపారు

ఐదుగురు నిందితుల అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న దక్షిణ,పశ్చిమ మండల ఇన్‌చార్జి డీసీపీ స్నేహ మెహ్రా,టాస్క్‌ఫోర్స్‌డీసీపీ రష్మీ పెరుమాళ్, అదనపు డీసీపీ అష్వాక్

మెహిదీపట్నం జూన్ 15: తమ తమ్ముడిని చంపాడన్న కోపంతో ఓ యువకుడిని కత్తులతో పొడిచి చంపిన సంఘటనలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. దక్షిణ మండలం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మీ పెరుమాళ్, దక్షిణ ,పశ్చిమ మండలం అదనపు డీసీపీ అష్వాక్, ఆసిఫ్‌నగర్ ఏసీపీ కిషన్, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జంగయ్యలతో కలిసి దక్షిణ, పశ్చిమ మండలం ఇన్‌చార్జి డీసీపీ స్నేహమెహ్రా వివరాలను వెల్లడించారు. ఆసిఫ్‌నగర్‌లో నివసించే కుత్బుద్దీన్ అలియాస్ ఖుద్దూస్(22) గతేడాది ఆగస్టు 27న ఆసిఫ్‌నగర్ జిర్రా వద్ద ఉన్న బాలాజీ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద సయ్యద్ ముజాహిద్దీన్ అనే యువకుడితో గొడవ పడి హత్య చేశాడు. ఆసిఫ్‌నగర్ పోలీసులు కుత్బుద్దీన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బెయిల్‌పై వచ్చిన కుత్బుద్దీన్ సోదరుడి వద్ద ఫర్నిచర్ పనిచేస్తున్నాడు. ఇదిలా ఉండగా ఆసిఫ్‌నగర్ కిషన్‌నగర్‌లో నివసించే ముజాహిద్దీన్ సోదరులు సయ్యద్ తాహెర్, సయ్యద్ ఇమ్రాన్ ,సయ్యద్ ముజఫర్‌లు తమ తమ్ముడిని చంపిన కుత్బుద్దీన్‌ను హత్యచేయాలని పథకం పన్నారు. ఈ నెల 13 గురువారం అర్ధరాత్రి తమ బావ సయ్యద్ అమన్, అతడి స్నేహితుడు షేక్ జావెద్ లతో కలిసి ఆసిఫ్‌నగర్‌లో పనులు ముగించుకుని వెళుతున్న కుత్బుద్దీన్‌ను వెంటాడి కత్తులతో పొడిచి, కర్రలతో కొట్టి పారిపోయారు. పోలీసులు అతడిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శనివారం ఉదయం ఆసిఫ్‌నగర్ కిషన్‌నగర్‌లో నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి కత్తులతో పాటు, ఓ ద్విచక్రవాహనాన్ని, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

సిటీబ్యూరో, జూన్ 15 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ భూములు, స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ హెచ్చరించారు. శనివారం నగరంలోని టోలిచౌకి సెవన్ టూంబ్స్ రోడ్‌లో సర్వే నంబరు 179 వద్ద ఉన్న ప్రభుత్వ భూమిలో ప్రభుత్వం నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను కూల్చివేసి అక్రమంగా ప్రహరీ నిర్మించినట్లు ఇటీవల తనిఖీల్లో రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించిన అధికారులు శుక్రవారం రాత్రి ప్రొక్లెయినర్‌తో కూల్చివేసి ప్రభుత్వ కాంపౌండ్ వాల్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. సంఘటనా స్థలాన్ని అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. కాంపౌండ్ వాల్‌ను కూల్చివేసిన వ్యక్తి వెంటనే ప్రభుత్వ కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులను తన సొంత డబ్బులతో చేపట్టాల్సిందిగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు కారణమైన అక్రమణ దారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు లేఖ రాశారు. షేక్‌పేట తహసీల్దార్ అనిత రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ల్యాండ్ పార్సిల్ 1120 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. షేక్‌పేట రెవెన్యూ పరిధిలోని టీఎస్ నంబరు 15/2,బ్లాక్ ఎం, వార్డు 13లో ప్రభుత్వ భూమిగా ఉంది. ఈ భూమి ఎల్‌బీ యాప్ రిజిస్ట్రేషన్ నంబరుతో ల్యాండ్ బ్యాంక్ పార్సెల్ జాబితా నమోదు చేశామని, ఇప్పటికే కొత్త టోలిచౌకి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం భూమిని ప్రతిపాదించడం జరిగిందని ఆమె తెలిపారు. సికింద్రాబాద్ ఆర్డీవో దశరథ్ సింగ్, సర్వేయర్ సాయికాంత్, రెవెన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు

పోలీస్‌స్టేషన్ స్థలం కబ్జాకు యత్నం

బంజారాహిల్స్,జూన్ 15: పోలీస్‌స్టేషన్‌కు కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నించిన వ్యక్తులపై ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది . వివరాల్లోకి వెళ్తే.. షేక్‌పేట మండల పరిధిలోని సర్వే నంబర్ 179లో టీఎస్ 15/2, బ్లాక్- ఎం, వార్డు-13లో టోలిచౌకి ఎస్ఏ కాలనీలో సెవెన్‌టూంబ్స్ రోడ్డులో సుమారు 1335 గజాల ప్రభుత్వ స్థలం ఉంది. ఈ స్థలాన్ని కొత్తగా నిర్మించతలపెట్టిన ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ కోసం కేటాయించారు. కాగా పక్కనే ఉన్న ప్లైడ్ ఇండియా లే అవుట్ ప్లాట్స్‌లో ఉంటున్న సయ్యద్ ఇమాద్ అహ్మద్, సయ్యద్ ఫాద్ అహ్మద్ అనే వ్యక్తులు స్థలాన్ని ఆక్రమించడం కోసం ప్రహరీని కూల్చి వేశారు. గతంలోనే ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో మరోసారి శుక్రవారం వారు స్థలం ఆక్రమణకు యత్నించారు. తహసీల్దార్ అనితారెడ్డి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

వసతుల గురించి తెలుసుకుంటున్న రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ జిల్లా జడ్జి పంచాక్షరి, అడ్మిన్ అధికారి కళార్చన

జువైనల్ హోంను సందర్శించిన జడ్జిలు

సైదాబాద్, జూన్ 15: సైదాబాద్‌లోని బాలుర జువైనల్ హోంను రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్యుడు, జిల్లా జడ్జి సీహెచ్ పంచాక్షరి, అడ్మిన్ అధికారి కళార్చన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జువైనల్ హోంలోని పాఠశాల, వంట గదులు, ఆర్చరీ స్టేడియం, ఆహార పదార్థాలను పరిశీలించి, చిన్నారులకు అందిస్తున్న ఆహార పదార్థాలను వారిని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులకు కల్పిస్తున్న ఏర్పాట్లను, వసతులను తెలుసుకొని అధికారులను అభినందించారు. జువైనల్ హోం డిపార్టుమెంట్ డిప్యూటీ డైరెక్టర్ మిర్జా అలీబేగ్, గోపీకుమార్, బాలుర సదనాల పర్యవేక్షణ అధికారులు నాలమల్ల నాగేశ్వరరావు, నవీన్‌కుమార్, అఫ్జల్ షా అలీ, కాశీనాథ్, జ్వాల, చార్వాక్ తదితరులు ఉన్నారు.

జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ బాయ్స్ హాస్టల్‌లో

ఆహారంలో పురుగులు

విద్యార్థుల ఆందోళన

ఆహారంలో వచ్చిన పురుగు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 15 : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలోని మంజీరా బాయ్స్ హాస్టల్‌లో విద్యార్థుల తినే ఆహారంలో పురుగు రావడంతో విద్యార్థులు ఆందోళన చేశారు. శనివారం మధ్యాహ్నం విద్యార్థులు ఆహారం తినేందుకు సిద్ధం కాగా ఓ విద్యార్థికి ప్లేట్‌లో పురుగు కనిపించింది. వెంటనే తోటి విద్యార్థులంతా కలిసి మెస్ ఇన్‌చార్జికి ఫిర్యాదు చేయగా.. స్పందించక పోవడంతో విద్యార్థులతో పాటు విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకుని హాస్టల్ వార్డెన్ దుర్గాప్రసాద్ అక్కడికి చేరుకుని విద్యార్థులకు సమాధానం చెప్పకుండా వెళ్లిపోయే ప్రయత్నం చేశాడు. విద్యార్థులు వార్డెన్ వాహనాన్ని అడ్డుకుని నిరసన తెలిపారు. విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్ వెంటనే రాజీనామా చేయాలన్నారు. అనంతరం వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ జి.వి.నర్సింహారెడ్డి హామీ మేరకు ఆందోళన విరమించారు. విద్యార్థి సంఘాల నేతలు రాహుల్ నాయక్, గాదె పవన్, బ్రహ్మం, శివారెడ్డి, సాయికుమార్, అర్జున్, రంజిత్, చందు, ఆదిత్య, అనీశ్, అరవింద్, ప్రేమ్‌కుమార్, సిద్ధార్థ, రోహిత్‌రెడ్డి, సాయివర్ధన్ తదితరులు ఉన్నారు.

ప్రియురాలితో భర్త.. పట్టుకున్న భార్య

గోల్నాక, జూన్ 15: ప్రియురాలితో భర్త ఉండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది భార్య. ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం..ముషీరాబాద్ ఎన్‌ఆర్‌టీ కాలనీకి చెందిన ప్రవీణ్‌కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా తాను పని చేసే ఓ ప్రైవేటు సంస్థలోనే పనిచేసే ఓ మహిళతో ప్రవీణ్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. దీంతో ప్రవీణ్ తన భార్య పిల్లలను సరిగా పట్టించుకోవడం లేదు. ఈ విషయం తెలుసుకున్న భార్య ఎలాగైన భర్త వివాహేతర సంబంధాన్ని బయట పెట్టాలని నిర్ణయించుకుంది. శనివారం డీడీ కాలనీలో ప్రవీణ్ అతడి ప్రియురాలితో ఏకాంతంగా ఉన్న సమయంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. ప్రియురాలికి దేహశుద్ధి చేసింది. దీంతో ప్రియురాలిని రక్షించేందుకు ప్రవీణ్ భార్యతో పాటు పిల్లలపై దాడికి దిగాడు. ప్రవీణ్ భార్య ఫిర్యాదుతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రవీణ్ తో పాటు ప్రియురాలని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డీసీఎంను ఢీ కొట్టిన బైక్.. ఇద్దరు మృతి

మూసాపేట, జూన్15: ముగ్గురు విద్యార్థులు త్రిబుల్ రైడ్ చేస్తూ వెనుక నుంచి డీసీఎం వాహనాన్ని ఢీ కొట్టగా తీవ్రగాయాలు కాగా ఇద్దరు మృతి చెందారు. సీఐ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం రాజీవ్‌గాంధీనగర్ చెందిన ఉదయ్‌కిరణ్(17), శివదీక్షిత్(17), షఫీ ముగ్గురు స్నేహితులు ఇంటర్ పూర్తి చేశారు. శనివారం తెల్లవారు జామున 2 గంటల సమయంలో సూరారం నుంచి కూకట్‌పల్లి మీదుగా కేపీహెచ్‌బీ కాలనీకి వెళ్తుండగా కూకట్‌పల్లి రత్నదీప్ వద్ద ముందు వెళ్తున్న డీసీఎం వాహనాన్ని ఢీ కొట్టారు. ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా కూకట్‌పల్లి పోలీసులు 108 సహాయంతో దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ ఉదయ్‌కిరణ్, శివదీక్షిత్ మృతి చెందారు. షఫీకి చికిత్స అందిస్తున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం బాటిళ్లు ధ్వంసం

బండ్లగూడ, జూన్ 15: ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తేవడంతో పాటు ఇక్కడ విక్రయిండం చట్టరీత్యా నేరమని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ దశరథ్ అన్నారు. శనివారం వివిధ రాష్ట్రాల నుంచి సుంకం చెల్లించకుండా అక్రమంగా తీసుకువచ్చిన మద్యం బాటిళ్లను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమానాశ్రయంలో పట్టుకున్న మద్యం బాటిళ్లు 686 కేసులకు సంబంధించిన 10,222 లీటర్ల మద్యాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. దీని విలువ రూ. కోటి 83లక్షల 42వేలు ఉంటుందని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి, పర్యాటక ప్రాంతం నుంచి అక్రమంగా మద్యం తీసుకువచ్చిన, రవాణా చేసిన చట్టం ప్రకారం శిక్షార్హులన్నారు.

రూ.2 కోట్ల బంగారు, వెండి ఆభరణాలు పట్టివేత

సిటీబ్యూరో, జూన్ 15(నమస్తే తెలంగాణ) : హైదరాబాద్‌లోని మెట్టుగూడ పీఎస్ పరిధిలో నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు రూ. 2 కోట్ల విలువ చేసే బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నుంచి అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో దాడులు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ డీసీపీ రష్మీ పెరుమాల్ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్-మెట్టుగూడలోని అపర్ణ ఉస్మాన్స్ ఎవరెస్ట్ అపార్ట్‌మెంట్ సమీపంలో ఉన్న హోండా కారు(టీఎస్03ఈయూ4579)లో బంగారం, వెండి ఆభరణాలతో నిండిన బాక్స్ తరలిస్తున్నట్లుగా గుర్తించి తనిఖీలు చేశారు. కారులో ఉన్న బజ్జూరి పూర్ణచందర్, సయ్యద్ బాబా షరీఫ్ వద్ద ఆభరణాలకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో కారు తోపాటు, రెండున్నర కిలోల బంగారం, వజ్రాభరణాలు, కిలో వెండి వస్తువులు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేశారు. ఇరువురిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసు సిబ్బంది ఎస్ఐ అశోక్ రెడ్డి, శ్రీనివాసులు దాస్, జ్ఞానదీపన్ ఈ సందర్భంగా డీసీపీ రష్మీ అభినందించారు. స్వాధీనం చేసుకున్న ఆభరణాలను ఇన్‌కం టాక్స్ విభాగానికి అందజేసినట్లుగా తెలిపారు.

తాను మరణిస్తూ.. ఐదుగురికి..

శ్రీనివాస్ (ఫైల్)

ఖైరతాబాద్, జూన్ 15 : తాను మరణించి ఐదుగురికి అవయవదానం చేశాడు ఓ యువకుడు. పంజాగుట్ట మాతానగర్‌కు చెందిన శ్రీనివాస్ (36) చిరువ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈనెల 9న శ్రీనివాస్ బైకుపై వెళ్తుండగా, చాదర్‌ఘాట్ వద్ద ఉన్న సాయిబాబా గుడి దగ్గర డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితుడిని సోమాజిగూడలోని యశోద దవాఖానలో చేర్పించారు. చికిత్స అందించిన వైద్యులు ఈ నెల 13న బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యులను కలిసిన జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవదానం విశిష్టతను వివరించగా అంగీకరించారు. ఆయన శరీరం నుంచి కాలేయం, మూత్రపిండాలు, కండ్లను సేకరించారు.

ఉచిత వైద్య శిబిరం

సిటీబ్యూరో, జూన్ 15 (నమస్తే తెలంగాణ): పుట్టుకతో అవయవ లోపాలున్న బాధితులతో పాటు ప్రమాదవశాత్తు అవయవాలు కోల్పోయి, కాలిన గాయాలకు గురైన బాధితులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. శనివారం నగరంలోని హకా భవన్, భరోసా సెంటర్‌లో నగర పోలీస్ విభాగం, ఆకార్ ఆశా హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో దాదాపు 150 మందికి మెడికల్ టెస్టులు చేశారు. శిబిరాన్ని నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేకంగా పర్యవేక్షించి రోగులతో మాట్లాడారు. వైద్యచికిత్స పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని సీపీ భరోసా ఇచ్చారు. సీసీఎస్ డీసీపీలు ఎన్ శ్వేత, కవిత, వైద్యులు డా.భరతెండు స్పైన్, డా.శాలిని సంప్రీతి, డా.తేజస్వీదాస్ పాల్గొన్నారు.

నీట్ పరీక్షపై బీజేపీ X కాంగ్రెస్

సుల్తాన్‌బజార్, జూన్ 15: ప్రధాని నరేంద్ర మోదీ డౌన్ డౌన్ అంటూ ఎన్ఎస్‌యూఐ నాయకులు, మరో వైపు సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ బీజేపీ కార్యకర్తల నినాదాలతో నాంపల్లిలోని బీజేపీ ప్రధాన కార్యాలయం ప్రాంగణం ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీసింది. నీట్ పరీక్షలో స్కాం జరిగిందంటూ ఎన్ఎస్‌యుఐ నాయకులు నాంపల్లి బీజేపీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. దీంతో ఎన్ఎస్‌యూఐ నాయకులు పెద్ద ఎత్తున మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఎన్ఎస్‌యూఐ నాయకులకు దీటుగా సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ బీజేపీ కార్యకర్తలు పోటా పోటీగా నినాదాలు చే శారు. అప్రమత్తమైన పోలీసులు అక్కడికి చేరుకొని బీజేపీ ప్రధాన కార్యాలయం ముట్టడికి యత్నించిన ఎన్ఎస్‌యూఐ నాయకులను అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు.

నాంపల్లిలోని బీజేపీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★**Universal College of Astrology,** Hyderabad (Estd. 1986), Founder President Jyotisha Guruji Late Sri P.V.K. Punneswara Rao - 43rd Batch of Astrology Classes for Beginners 'Jyothisha Praveena' (KP) and Advanced Course, (3rd year) 'Jyothisha Siromani'. Sunday Classes commence from 16th June, 2024 at Chikkadpally. Contact: 8500118609/ 9908005588 / 9246506453.
NT-97551

★**మావద్ద నవరత్నాలు, పచ్చ, నీలం, పగడం,** పుష్యరాగం, ముత్యం, కెంపు మొ।। జాతిరత్నాలు లభించును. సంప్ర: SLNJ, షాపు నెంబర్: 3-4-444/1, జనరల్ బజార్, Venu Anumala. Ph: 9032701999.
NT-334210

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★**వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర** సిద్ధి పొంది వున్నారు. ఆహార మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085.
NT-327846

WATER PROOFING

★**సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్,** స్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం।। గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558.
NT-333884

★**Srinivas Water Proofing Service: Specialist in** Walls, Slab Crack Filling, Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 yrs. We also do Plumbing & Painting Works. Ph: 9912802431.
NT-333876

PEST CONTROL

★**ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK** 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/-, చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736.
NT-334214

★**చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ** కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227.
NT-334110

PACKERS & MOVERS

★**Sri Sai Packers & Movers Local and all over India,** Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-334207

GOLD FINANCE

★**మీ బంగారం బ్యాంకుల్లోగానీ,** మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-334237

GOLD RELEASE

★**మీ బంగారం ముత్తూట్, మణప్పరం** మరియు ఏ ఇతర బ్యాంకుల్లో తాకట్టు ఉన్నా, విడిపించి కొనబడును. 100% గ్యారంటీ. Ph: 9010025779.
NT-327656

SAT/GRE/HOME TUITION

★**SAT / GRE / IELTS Coaching at** Student's home by 30+ yrs. Exp. Trainer, capable of Teaching both English and Maths. Excellent Scores! WhatsApp: 7337553535.
NT-333702

INSURANCE ADVISOR

★**Health Insurance Advisor: 1) Without Investment, 2) Training** and Support, 3) Additional Income, 4) Financial Freedom, 5) Life Time Income, 6) No Target - No Limit, 7) Part or Full Time. Dont' Disturb Current Job / Business / Study. For more details: 9866430054.
NT-334107

FINANCE SERVICES

★**ప్రైవేట్ ఫైనాన్స్/No CIBIL** లేకున్నా/ఇంటిపై/అపార్ట్‌మెంట్ ప్లాట్‌పై/విల్లాపై/ఓపెన్ ప్లాట్స్‌పై HMDA/DTCP/GPA/ హైదరాబాద్ 60 కిలోమీటర్ల లోపల మాత్రమే. సెల్: 6301632574.
NT-333889

TOURS & TRAVELS

★**మహదేవ టూర్స్:** చార్ ధాం యాత్ర 20 సెప్టెంబర్, అమరనాథ్ యాత్ర 7 జూలై, కాశీ యాత్ర 5 అక్టోబర్ మరియు 6 నవంబర్ @ 9908844377.
NT-339515

OLD AGE HOME

★**ఒమేగా హోంకేర్: వంట/ఇంటిపని, వృద్ధులకు,** పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం।। చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-327737

★**వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C** అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083.
NT-327838

PLOT FOR SALE

★**E/F Open Plot 172 Sq.Yards HUDA** approved Layout in Engineer's Colony, Phase-I, Chintalkunta, LB Nagar Near Jahangir Colony, 9866222055.
NT-333802

★**కీసర బొమ్మలరామారం,** HMDA లిమిట్స్‌లో గే।।క।। ఫుల్ డెవలప్‌మెంట్స్, 4 లైన్స్ రోడ్‌కు దగ్గరలో ప్లాట్స్ కలవు. Rs. 5,499/- per Sq.yd. Ph: 8121643053.
NT-334239

★**ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు** తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640.
NT-333886

★**TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ** ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ పైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్, Ph: 7569805677.
NT-327662

★**101 Acres: HMDA & DTCP Approved** Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101.
NT-325809

★**FOXCONN Estates 25 Acers** HMDA Villa Plots with Club House, Nr. Kongara collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961.
NT-333873

ప్రభుత్వ ఉద్యోగులకు & NRI లకు శుభవార్త

వాయిదాలలో ప్లాట్ల అమ్మకం

Hyderabad - Vijayawada Highway facing, 6 lines Highway. Choutuppal Municipality, పరిధిలో మరో గచ్చిబౌలి కాబోతుంది (IT SEZ). Villa / Open plot 300 & 200 Sq.Yds, HMDA, RERA approved, Under ground drainage & Electricity, Gated Community, L.B. Nagar నుండి 30 KM. **24 Months EMI** సౌకర్యం కలదు, లోన్ సౌకర్యం కూడా కలదు

G.V. Reddy: **9000 444 800**

FLAT FOR SALE



★**Flat No. 502, 2BHK, 1219** Sft., E/F, NCD Vivanta, Opp. Vijetha Super Market, Mokila. Ph: 8297565101.
NT-333659

HOUSE FOR SALE

★**Mettuguda, Near Metro Station, Indp.** House 130 yds., G+1, G Flr.- 3BHK, 1st Flr.; 1BHK-2, W/F Rent: 28K (PM), Price: 1.12 Cr. (Neg). Ph: 9603512555, 9182278050.
NT-334145

★**Triplex Villas @ Kompally, just 100m** away from Main Road, BUA 3200 Sft., Ground + 2 + Pent House, 4BHK, Home Theater, Gym, 2 Car Parkings: 7989823139, 9866809090.
NT-327849

★**వరంగల్ హైవే @ ఆలేరు టౌన్‌కి అతి సమీపంలో** DTCP అప్రూవ్డ్ TLp No. 232/2022/H కేవలం @ 17.90 లక్షలకే indp ఇల్లు కట్టుకోవడానికి అనుకూలమైన స్థలం. స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 9030751733.
NT-333878

రెసిడెన్షియల్ ప్లాట్లు

★**నియర్ యాదగిరిగుట్ట తక్కువ** ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255.
NT-320394

REAL ESTATE

★**హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, కోదాడ** పరిసర ప్రాంతాలలో స్థలాలు, పొలాలు, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా & డెవలప్ చేసి ఇవ్వాలన్నా సంప్ర: 9133915599, 7995912999.
NT-16-All

SPACE FOR RENT

★**Commercial & Residential Space** for Rent in Saroornagar, Near Shiva Ganga Theatre Independent House 4BHK 4400 Sft. Ground and First Floor with Parking and at Malakpet Near PVR Theatre 2BHK at 3rd and 4th Floor. Cell: 9949470931, 9393314263.
NT-01907

WANTED

jobs Apply Now!

★**Corel Draw Photo Shop